### బీఆర్ఎస్ ప్రభుత్వం..

# ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

- ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి
- నారాయణపేటలో విస్తృత ప్రచారం



నారాయణపేటలో ప్రచారం నిర్వహిస్తున్న స్వాతిరెడ్డి

నారాయణపేట, అక్టోబర్ 29: సంక్షేమ పథకాల అమలులో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి అన్నారు. ఆదివారం ఆమె పట్టణంలోని 5వ వార్డులోని ఆర్టీసీ కాలనీ, మోనప్ప కాలనీ, సత్యసాయి కాలనీ, సివిల్ లైన్, 16వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, కౌన్సిలర్లు నారాయణమ్మ, అనిత, మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు విజయ్‌సాగర్, నాయకులు చంద్రకాంత్, ప్రతాప్‌రెడ్డి, సుభాష్, బుల్లెట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

### భారీ మెజార్టీతో గెలిపించాలి

నారాయణపేట టౌన్, అక్టోబర్ 29: పట్టణ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకట్రాములు, శివరాంరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని 7, 12, 13, 15, 18 వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గడప గడపకూ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, సంక్షేమ పథకాలను, ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధిని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని, పని చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి రాజేందర్‌రెడ్డికి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు ప్రతాప్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, రఘు తదితరులు పాల్గొన్నారు.



మరికల్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### అప్పిరెడ్డిపల్లిలో..


నారాయణపేట రూరల్, అక్టోబర్ 29: పేట మండలం అప్పిరెడ్డిపల్లిలో ఆదివారం ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిం చి మరో సారి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించా లని కోరారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు సుభాన్ రెడ్డి, విశ్వనాథ్, బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

### మరికల్‌లో..

మరికల్, అక్టోబర్ 29: మండల కేంద్రంలో ఆదివారం జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గౌని సురేఖారెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇం టింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే పేదలకు ఆరోగ్య బీమా అమలు చేస్తారని దీని వల్ల లబ్ధిదారులకు రూ.15 లక్షల వరకు ఉచిత వైద్యం అందుతుందన్నారు. పేట నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే ఎస్.ఆర్ రెడ్డిని మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే మండలంలోని ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవికుమార్, సర్పంచ్ కస్పే గోవర్ధన్, ఎంపీటీసీ గోపాల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతయ్య, నాయకులు కృష్ణారెడ్డి,హన్మిరెడ్డి, కొండారెడ్డి, బసంత్, కృష్ణయ్య, నర్సింహులు, రామస్వామి, శివకుమార్, పుల్లయ్య గౌడ్, సుధకార్‌గౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

### ధన్వాడలో..

ధన్వాడ, అక్టోబర్ 29: మండలంలో వివిధ గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ ఎం. వెంకట్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మట్లాడుతూ మండలాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ధన్వాడ సర్పంచ్ చిట్టెం అమరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మురళీధర్ రెడ్డి, బాలరాజు ఎంపీటీసీ కడపయ్య, నాయకులు బాలయ్య, శ్రీనివాసులు, సునీల్‌కుమార్‌రెడ్డి, సచిన్, సుధీర్‌కుమార్‌రావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేట పట్టణంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



పేట మండలం జాజాపూర్‌లో...



ధన్వాడ మండలంలో..

# ఘనంగా దసరా ముగింపు ఉత్సవాలు



దామరగిద్ద అంబాభవానీ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

దామరగిద్ద, అక్టోబర్ 29: మండల కేంద్రంలోని అంబా భవానీ ఆలయంలో ఆదివారం దసరా ముగింపు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల వితరణ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో క్షత్రీయ సమాజ్ మండల అధ్యక్షుడు రఘువీర్, నాయకులు సుదర్శన్, అనిల్, గోపాల్‌రావు, పెందు వెంకట్‌రావు, చందు జమన్, క్షత్రీయ సమాజ్ మహిళలు పాల్గొన్నారు.

### పేట పట్టణంలో..

నారాయణపేట టౌన్, అక్టోబర్ 29: నవరాత్రి ఉత్సవాల ముగింపును పురస్కరించుకొని ఆదివారం ఎస్ఎస్‌కే సమాజ్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబాభవానీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌కే సమాజ్ సభ్యులు, మహిళా మండలి సభ్యులు, యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఆలయాల్లో ప్రత్యేక పూజలు

నారాయణపేట రూరల్, అక్టోబర్ 29: చంద్రగ్రహణం సందర్భంగా శనివారం రాత్రి మూసివేసిన ప్రధాన ఆలయాలను ఆదివారం తెరిచి శుద్ధి చేసి ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని ఎక్లాస్‌పూర్ బాలాజీస్వామి ఆలయంలో పూజారి మాణిక్‌శాస్త్రి ఆధ్వర్యంలో, లోకపల్లి లక్ష్మమ్మ ఆలయంలో పూజారి సోమశేఖరస్వామి ఆధ్వర్యంలో సంప్రోక్షణ చేసి ప్రత్యేక పూజలు చేశారు.

# ఎమ్మెల్యే 'పట్నం'ను భారీ మెజార్టీతో గెలిపించాలి




కోస్గిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోస్గి, అక్టోబర్ 29 : కొడంగల్ నియోజకర్గ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ నాగులపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆదివారం కోస్గి మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రస్నం అనితాబాలరాజ్, నాయకులు హన్మంతు, ఎర్ర కిష్టప్ప, కుంద్రు విజయ్‌కుమార్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి ఇద్దరి మృతి

ధన్వాడ, అక్టోబర్ 29 : చేపల వేటకు వెళ్లి చెరువులో పడి ఇద్దరు మృతి చెందిన ఘటన ఆదివారం ధన్వాడ మండలం కిష్టాపూర్‌లో చోటుచేసుకున్నది. ఎస్సై రమేశ్ కథనం మేరకు కిష్టాపూర్ గ్రామానికి చెందిన దారెమోని కృష్ణయ్య(40), వడ్డె బాలరాజ (24) శనివారం రాత్రి గ్రామ సమీపంలోని రామ సముద్రం చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లి ఉదయం వరకు తిరిగి రాలేదు. అనుమానంతో కుటుంబ సభ్యులు చెరువు దగ్గరకు వెళ్లి చూడగా సెల్‌ఫోన్, బట్టలు గట్టుపై కనిపించడంతో వలలో చిక్కుకొని మృతిచెందినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి చేరుకొని శవాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం నారాయణపేట జిల్లా దవాఖానకు తరలించినట్లు ఎస్సై తెలిపారు. మృతుల కుటంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.





కృష్ణయ్య, బాలరాజు మృతదేహాలు